ఆదివారం 13-7-2024

# ముందడుగు

దినపత్రిక


సంపుటి: 1, సంచిక: 392, పేజీలు: 4 | ₹6

EPAPER.MUNDADUGU.COM

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD | KARIMNAGAR | WARANGAL | JAGITYAL | KHAMMAM | NALGONDA | MAHABOOBNAGAR | NIZAMABAD

మీ ప్రాంతంలో జరిగే ఏలాంటి సమస్య ఐనా ముందడుగు దృష్టికి తీసుకురండి.. సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేద్దాం. మీ ప్రాంతంలో మీరు ముందడుగు పౌర పాత్రికేయుడిగా పనిచెయోచ్చు.. మీ సమస్యలపై స్పందించండి..

Mundadugu whatsapp:
9491114616
email: mundadugu111@gmail.com



## జూన్ 25న రాజ్యాంగ హత్యా దినం

### 'ఎక్స్' వేదికగా అమిత్ షా ప్రకటన

ముందడుగు ఢిల్లీ:

దేశంలో దాదాపు 50ఏళ్ల క్రితం అత్యయిక స్థితిని విధించిన జూన్ 25వ తేదీని 'రాజ్యాంగ హత్యా దినంగా ప్రకటించింది. ఈ మేరకు కేంద్రం శుక్రవారం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ విషయాన్ని హోం మంత్రి అమిత్ షా 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. 1975 జూన్ 25న అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ తన మిగతా 2లో

## హాథ్రాస్ కేసును నిరాకరించిన సుప్రీం కోర్టు


### ఇలాంటి కేసులకు హైకోర్టులు ఉన్నాయని వెల్లడి

ముందడుగు ఢిల్లీ:

ఉత్తరప్రదేశ్‌లో జరిగిన హాథ్రస్ తొక్కిసలాట ఘటనపై విచారణ కోరుతూ దాఖలైన పిటిషన్‌ను స్వీకరించేందుకు సుప్రీంకోర్టు శుక్రవారం నిరాకరించింది. ఇటువంటి కేసులు దేశ ప్రజలను కలవరపెడుతున్నాయని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై. చంద్రచూడ్, న్యాయమూర్తులు జె. బి.పార్దివాలా, మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం పేర్కొంది. ఇటువంటి కేసులను పరిష్కరించేందుకు హైకోర్టులు సిద్ధంగా ఉన్నాయని పేర్కొంటూ, ఈ విషయంలో అలహాబాద్ హైకోర్టును ఆశ్రయించాలని పిటిషనర్‌ను ఆదేశించింది. జులై 2న జరిగిన హాథ్రస్



తొక్కిసలాట ఘటనపై విచారణ జరిపేందుకు సుప్రీంకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి పర్యవేక్షణలో ఐదుగురు సభ్యులతో కూడిన నిపుణుల కమిటీని నియమించాలని పిటిషనర్ విశాల్ తివారీ అత్యున్నత న్యాయస్థానాన్ని కోరారు. ఇటువంటి సంఘటనలు జరిగినప్పుడు క్షతగాత్రులకు వెంటనే వైద్యం అందించడానికి వైద్యశాలలు అందుబాటులో లేకపోవడం దేశంలో ఉన్న పెద్ద సమస్యగా పిటిషనర్ పేర్కొన్నారు. ఈ సమస్యపై సుప్రీం దృష్టిపెట్టాలని కోరగా, సీజేఐ దీనిని తిరస్కరించారు.



1978 తర్వాత తెరచుకోనున్న పూరీ రత్న భాండాగారం..

మిగతా 2లో



ఆరోపణలు నిజమైతే ఐఏఎస్ పోయినట్టే

మిగతా 3లో

## ఆమెను కించపరిచేలా మాట్లాడొద్దు

- జీవితంలో గెలుపోటములు సహజం
- స్మృతి ఇరానీ విషయంలో రాహుల్ గాంధీ

ముందడుగు ఢిల్లీ:

జీవితంలో గెలుపోటములు సహజమని, కేంద్ర మాజీ మంత్రి స్మృతి ఇరానీని కించపరిచే విధంగా మాట్లాడటం మానుకోవాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విజ్ఞప్తి చేశారు. జీవితంలో గెలుపోటములు సంభవిస్తుంటాయి. ఈ విషయంలో స్మృతీ ఇరానీతోపాటు ఇతర నేతలను కించపరిచే విధంగా మాట్లాడొద్దు. దురుసుగా ప్రవర్తించడం మానుకోవాలి. ఇతరులను కించపరచడం, అవమానించడం బలహీనతకు సంకేతం'' అని రాహుల్ గాంధీ 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో ఉత్తర్ ప్రదేశ్‌లోని అమేఠీ స్థానం నుంచి పోటీ చేసిన స్మృతి



ఇరానీ.. కాంగ్రెస్ నేత కిశోరీలాల్ శర్మ చేతిలో ఓటమిపాలయ్యారు. రాహుల్ కుటుంబానికి అత్యంత సన్నిహితుడిగా పేరున్న కిశోరీలాల్.. ఇరానీపై 1.6లక్షల ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఈ క్రమంలోనే ఆమెపై పలువురు విమర్శలు గుప్పిస్తుండటంపై రాహుల్ గాంధీ పైవిధంగా స్పందించారు.




## బలమైన వ్యవస్థగా హైడ్రా ఉండాలి

- ఫ్లెక్సీల తొలగింపు బాధ్యత హైడ్రాకు ఇవ్వాలి
- హైడ్రా విధి విధానాలపై రేవంత్ రెడ్డి సమీక్ష

ముందడుగు హైదరాబాద్:

గ్రేటర్ హైదరాబాద్ నగర పరిధిలో విపత్తుల నిర్వహణ విభాగాన్ని విస్తృతం చేయాలన్న లక్ష్యంతో ఏర్పాటు చేసిన హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ (హైడ్రా) విధి విధానాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నతాధికారులతో సమీక్షించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ... హోర్డింగ్స్, ఫ్లెక్సీల తొలగింపు బాధ్యత హైడ్రాకు ఇవ్వాలని సూచించారు. జోన్ల విభజనలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, నాలాలు, చెరువులు, ప్రభుత్వ స్థలాల ఆక్రమణలపై కఠిన నిబంధనలు రూపొందించాలని ఆదేశించారు. ఒక బలమైన వ్యవస్థగా హైడ్రా ఉండాలని, అందుకు అవసరమైన ప్రత్యేక నిధులు కేటాయించే అంశాన్ని పరిశీలించాలని సూచించారు.



యువకుడిని వెంటాడుతున్న పాము

మిగతా 3లో



గుండె జబ్బుల రిస్క్ తగ్గుతుంది

మిగతా 4లో


ముందడుగు
ఆదివారం, 13-7-2024, హైదరాబాద్.

# జూన్ 25న రాజ్యాంగ హత్యా దినం

మొదటిపేజీ తరువాయి

నియంతృత్వ పాలనతో దేశంలో అత్యయిక స్థితి విధించి ప్రజాస్వామ్యం గొంతు నులిమేశారు. ఎలాంటి కారణం లేకుండా లక్షలాది మందిని జైల్లో పెట్టారు. మీడియా గళాన్ని అణగదొక్కారు. ఆ చీకటి రోజులకు నిరసనగా ఇక నుంచి ఏటా జూన్ 25ను 'సంవిధాన్ హత్య దివస్'గా నిర్వహించాలని నిర్ణయించాం. ఎమర్జెన్సీ సమయంలో ప్రజలు అనుభవించిన వేదనను, దాన్ని ఎదిరించి నిలబడిన యోధులను ఆ రోజున గుర్తు చేసుకుందాం'' అని అమిత్ షా రాసుకొచ్చారు.

# 1978 తర్వాత తెరచుకోనున్న పూరీ రత్న భాండాగారం..



ముందడుగు ఒడిశా:
ఒడిశా పూరీలో కొలువైన శ్రీ జగన్నాథ దేవాలయం ప్రపంచవ్యాప్తంగా ఎంతో ప్రసిద్ధిచెందింది. పూరీ జగన్నాథుని రత్న భాండాగారాన్ని జులై 14వ తేదిన తెరవాలని ఒడిశా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ భాండాగారం ఎంతో రహస్యమైన గది. ఇందులో అనేక అమూల్యమైన అభరణాలున్నాయని సమాచారం. ఈ భాండాగారంలోని ఐదు పెట్టెల్లో ఉన్న అమూల్యమైన ఆభరణాలను లెక్కించేందుకే ఈ నెల 14న దీనిని తెరవబోతున్నారు. ఆ సమయంలో అనుసరించవలసిన మార్గదర్శకాలను అధికారులు ప్రభుత్వానికి నివేదిక పంపించారు.
1978 తర్వాత తొలిసారిగా ఈ రత్న భాండాగారాన్ని తెరవబోతున్నారు. అయితే, చాలా సందర్భాల్లో ఈ రత్నభాండాగారాన్ని తెరిచేందుకు ప్రయత్నించినా పాముల భయంతో చాలామంది లోపలకి వెళ్లలేపోయారు. అయితే పురాతన దేవాలయాల్లోని ఖజానాలకు పాములు కాపలా ఉంటాయనే నమ్మకం ఇంకా నెలకొని ఉండడంతో ఇందులో వెళ్లేందుకు చాలామంది భయపడుతున్నారు. గతంలో రాజులు, భక్తులు సమర్పించిన అనేక బంగారు, వజ్ర, రత్నాభరణాలు ఈ రత్నాభాండాగారంలో ఉన్నాయని చాలామంది భావిస్తున్నారు. వీటి ధర వెలకట్టలేదని కూడా చాలామంది అంచనా వేస్తున్నారు.

అటువంటి అత్యంత విలువైన ఆభరణాల భద్రతపై ప్రజల్లో అనుమానాలు రేకెత్తడంతో ఈ రత్నాభాండగారాన్ని తెరిచేందుకు కొన్నేళ్లుగా ప్రయత్నాలు సాగుతున్నాయి. గతంలో హైకోర్టు ఆదేశాల మేరకు భాండాగారం తలుపులు తెరిచేందుకు 2018 ఏప్రిల్ 4వ తేదిన నిపుణుల బృందం వెళ్లింది. ఆ రహస్య గది తాళం చెవి లేకపోవడంతో లోపలకు వెళ్లలేక నిపుణుల బృందం వెనుదిరిగింది. ఈసారి అధికారులు అన్నీ ప్రణాళికలతో ఈ రహ్యాసగదిని తెరిచేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

# తన భార్యకు పరిహారం రావాలి

■తమ భూమిని ముడా అక్రమంగా లాక్కొంది
■కర్ణాటక సిఎం సిద్ధరామయ్య



ముందడుగు కర్ణాటక:
తన భార్య పరిహారం పొందేందుకు అర్హురాలని, తమ భూమిని మైసూరు నగరాభివృద్ధి సంస్థ (ముడా) అక్రమంగా లాక్కుందని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య అన్నారు. విపక్ష నాయకులవి అర్థం లేని ఆరోపణలు అని తోసిపుచ్చారు. ఈసందర్భంగా ఆయన ఓ జాతీయ మీడియా సంస్థతో మాట్లాడారు. మైసూరులోని కెసరె గ్రామంలో సిద్ధరామయ్య సతీమణికి మూడు ఎకరాల భూమి ఉండేది. దానిని ఆమె సోదరుడు ఆమెకు కానుకగా ఇచ్చారు. అయితే అభివృద్ధి పనుల్లో భాగంగా 'ముడా' దానిని స్వాధీనం చేసుకుంది. పరిహారంగా 2021లో విజయనగర ప్రాంతంలో 38,283 చదరపు అడుగుల ప్లాట్లను కేటాయించింది. కెసరెలోని ల్యాండ్‌తో పోలిస్తే.. విజయనగరలో భూమి మార్కెట్ ధర చాలా ఎక్కువగా ఉంది. అదే భాజపా విమర్శలకు కారణమైంది. ఆ పార్టీ హయాంలోనే ఈ కేటాయింపు జరిగింది. 2014లో తాను ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఆమె పరిహారం కోసం దరఖాస్తు చేసుకుందని గుర్తు చేశారు. అయితే తాను సీఎంగా ఉన్నంతకాలం ఆ పరిహారం ఇవ్వడం కుదరదని చెప్పానన్నారు. దాంతో 2021లో మరో దరఖాస్తు చేసుకోగా.. అప్పటి భాజపా ప్రభుత్వం విజయనగరలో భూమి కేటాయించిందని వెల్లడించారు. మార్కెట్ ధర ఎక్కువగా ఉందని భాజపా భావిస్తే.. దానిని వెనక్కి తీసుకొని తన భార్యకు చెందాల్సిన పరిహారాన్ని ఇవ్వాలన్నారు.

# డ్రగ్స్ తీసుకొచ్చిన టాంజానియా యువతి

## 2 ఏళ్ల జైలు శిక్ష విధించిన రంగారెడ్డి కోర్టు

ముందడుగు రంగారెడ్డి:
డ్రగ్స్ స్మగ్లింగ్‌కు సంబంధించిన కేసులో రంగారెడ్డి జిల్లా కోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. హైదరాబాద్‌కు డ్రగ్స్ తీసుకొచ్చిన టాంజానియా దేశానికి చెందిన ఓ యువతికి ఏకంగా 12 ఏళ్ల జైలు శిక్ష విధించింది. వివరాల ప్రకారం.. 2021వ సంవత్సరంలో టాంజానియాకు చెందిన ఓ యువతి హైదరాబాద్‌కు డ్రగ్స్ తీసుకొచ్చింది. శంషాబాద్ ఎయిర్‌పోర్టులో దిగగానే ఆ యువతి ప్రవర్తనపై ఇకోట్ల రూపాయల విలువచేసే మూడు



కిలోల హెరాయిన్‌ను డీఆర్ఐ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. తిను బండారాల రూపంలో డ్రగ్స్‌ను హైదరాబాద్ తీసుకొచ్చింది ఆ టాంజానియా యువతి. టాంజానియా యువతిని అరెస్టు చేసి డీఆర్ఐ ఛార్జ్‌షీట్ దాఖలు చేసింది. తాజాగా ఈ కేసుకు సంబంధించి రంగారెడ్డి జిల్లా కోర్టు తీర్పు వెలువరించింది.



# రాష్ట్రం నుంచి ఢిల్లీ పెద్దలకు సూట్‌కేసులు

■ఎనిమిది నెలలైనా హామీలు అమలు చేయలే
■కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ ఒక్కటే
■బిజెపి రాష్ట్ర సమావేశంలో కిషన్ రెడ్డి

ముందడుగు తెలంగాణ:
తెలంగాణలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రెండూ ఒకటేనని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. హైదరాబాద్ శంషాబాద్‌లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అధ్యక్షతన శుక్రవారం రాష్ట్ర విస్తృత కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ హాజరయ్యారు. కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్, ఎంపీ లక్ష్మణ్ సహా ఎంపీలు, ఎమ్మెల్యేలు, బీజేపీ రాష్ట్ర పదాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించిన కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహించిన మల్కాజిగిరిలో, ఆయన సొంత జిల్లా అయిన మహబూబ్‌నగర్‌లోనూ బీజేపీ జెండా ఎగిరిందని కిషన్‌రెడ్డి అన్నారు. పదేళ్లు పాలించిన బీఆర్ఎస్ ఒక్క ఎంపీ సీటు గెలవలేకపోయిందన్నారు.

వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామన్నారు. ఎనిమిది నెలలైనా ఇచ్చిన హామీలను అమలు చేయలేదని కాంగ్రెస్ సర్కారుపై కిషన్ రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ నిరంకుశ పాలనపై విద్యార్థులు, మహిళలు పోరాటాలు చేస్తున్నారన్నారు. బీఆర్ఎస్ మాదిరిగానే కాంగ్రెస్ ఫిరాయింపులకు పాల్పడుతోందని రాజకీయ ఫిరాయింపులే అజెండాగా కాంగ్రెస్ పాలిస్తోందని విమర్శించారు. రాష్ట్రాన్ని దోపిడీ చేసి ఢిల్లీ పెద్దలకు సూట్‌కేసులు పంపుతున్నారని కిషన్ రెడ్డి ఆరోపించారు.

# హిమాన్షు ను ఆశీర్వదించిన కేసీఆర్



మనుమడు హిమాన్షు ను బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ ఆశీర్వదించారు. శుక్రవారం ఎర్రవల్లిలోని కేసీఆర్ నివాసంలో హిమాన్షు పుట్టినరోజు వేడుకలు జరుపుకొన్నారు. ఈ సందర్భంగా మనుమడిని శతమానంభవతి అంటూ కేసీఆర్ దంపతులు ఆశీర్వదించారు. అనంతరం గ్రీన్ ఇండియా చాలెంజ్ ఫౌండర్, మాజీ ఎంపీ సంతోష్‌కుమార్ పిలుపుమేరకు హిమాన్షు మొక్క నాటారు. నానమ్మ శోభ, మాతృమూర్తి, కేటీఆర్ సతీమణి శైలిమ, అమ్మమ్మ శశికళ, వినోదమ్మ, మాజీ ఎంపీ సంతోష్ కుమార్ సహా పలువురు కుటుంబ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి పాల్గొన్నారు.

ముందడుగు
ఆదివారం,
13-7-2024,
హైదరాబాద్.

# ఆరోపణలు నిజమైతే ఐఏఎస్ పోయినట్టే

- చిక్కుల్లో వివాదాస్పద ట్రైయినీ ఐఏఎస్ పూజా ఖేద్కర్
- ఏకసభ్య కమిటీని ఏర్పాటు చేసిన కేంద్రం




ముందడుగు ఢిల్లీ : ట్రైయినీ ఐఏఎస్ పూజా ఖేద్కర్ అధికార దుర్వినియోగానికి పాల్పడటంతోపాటు, యూపీఎస్సీకి తప్పుడు అఫిడవిట్ సమర్పించారన్న ఆరోపణలు రావడంతో కేంద్రం ఏకసభ్య కమిటీని ఏర్పాటు చేసింది. డిపార్ట్‌మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ ట్రైనింగ్ అదనపు కార్యదర్శి మనోజ్ ద్వివేదీ ఇప్పటికే దర్యాప్తు ప్రారంభించారు. రెండు వారాల్లో ఆయన ఓ నివేదిక ఇవ్వనున్నారు. ఒకవేళ ఆ దర్యాప్తులో ఆరోపణలు నిజమని తేలితే పూజా ఖేద్కర్‌ను సర్వీసు నుంచి తొలగించే అవకాశం ఉన్నట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. అంతేకాకుండా నిజాలు దాచిపెట్టి, తప్పుడు మార్గంలో ఉద్యోగంలో చేరినందుకు ఆమెపై క్రిమినల్ చర్యలు కూడా తీసుకోవచ్చని తెలిపాయి.

ఖేద్కర్ యూపీఎస్సీ అభ్యర్థిత్వంపైనా అనుమానాలు రేకెత్తాయి. తనకు నేత్ర, మానసిక సమస్యలు ఉన్నట్లు యూపీఎస్సీకి సమర్పించిన అఫిడవిట్‌లో ఖేద్కర్ పేర్కొన్నారు. 2022 ఏప్రిల్లో తొలిసారి ఢిల్లీలోని ఎయిమ్స్‌లో వైద్య పరీక్షలకు పిలువగా ఆమె కొవిడ్ సాకుగా చూపించి వెళ్లలేదు. ఆ తర్వాత కూడా కొన్ని నెలలపాటు వైద్య పరీక్షలకు హాజరుకాలేదు. చివరికి ఆరోసారి పిలుపురాగా.. పాక్షికంగా పరీక్షలు చేయించుకున్నారు. దృష్టి లోపాన్ని అంచనా వేసే కీలకమైన ఎమ్మారై పరీక్షకు ఆమె హాజరు కాలేదు. ఆమె సివిల్ సర్వీసెస్ అపాయింట్‌మెంట్ ఏదోరకంగా పూర్తయింది. ఆ తర్వాత కమిషన్ ఆమె ఎంపికను ట్రైబ్యూనల్‌లో సవాలు చేసింది. 2023 ఫిబ్రవరిలో ఆమెకు వ్యతిరేకంగా తీర్పు వచ్చింది. అయినా.. తన నియామకాన్ని కన్‌ఫర్మ్ చేసుకుంది. పూజా ఓబీసీ ధ్రువీకరణ పత్రాలపైనా వివాదాలున్నాయి. దాని ఆధారంగానే ఆమెకు 841వ ర్యాంక్ వచ్చినా ఐఏఎస్ హోదాను పొందగలిగింది. ఈ నేపథ్యంలో కేంద్రం ఏర్పాటుచేసిన దర్యాప్తు కమిటీ నివేదిక కీలకంగా మారింది. ఆ నివేదికను బట్టే ఖేద్కర్‌పై చర్యలు తీసుకునే అవకాశం ఉంది.

# యువకుడిని వెంటాడుతున్న పాము

- 40రోజుల్లో ఏడు సార్లు పాము కాటు
- ఎక్కడికెళ్లినా పాము కాటు తప్పడం లేదు





ముందడుగు ఉత్తరప్రదేశ్ ఒక వ్యక్తికి తన జీవితకాలంలో ఎప్పుడో ఒకసారి పాము కనిపించవచ్చు. అనుకొని సంధర్బాలలో పాము కాటుకు గురయ్యేవారు చాలా తక్కువ మంది ఉంటారు. కాని ఉత్తరప్రదేశ్ ఫతేపూర్‌కు చెందిన 24 ఏళ్ల వికాస్ దూబే అనే వ్యక్తిని 40 రోజుల్లో ఏడు సార్లు పాము కాటుకు గురయ్యారు. మొదటగా జూన్ 2న రాత్రి ఇంట్లో వికాస్‌ను పాము కాటేసింది. కుటుంబ సభ్యులు వెంటనే అతడిని ఓ ప్రైవేటు దవాఖానకు తరలించారు. చికిత్స అనంతరం కోలుకున్నాడు. 10న మరోమారు అతడు పాముకాటు బారినపడ్డాడు. చికిత్స తీసుకున్నాక పాములంటే అతడికి భయం పుట్టింది. నిత్యం అప్రమత్తంగా ఉండేవాడు. అయినప్పటికీ అదే నెల 17న మళ్లీ అతడిని పాము కాటేసింది. ఈసారి అతడు అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయాడు. మళ్లీ అదే దవాఖానలో చికిత్స పొందాడు. ఆ తర్వాత కొన్ని రోజులకే మళ్లీ పాము కాటేసింది. మళ్లీ వచ్చిన దూబేను చూసి వైద్యులు ఆశ్చర్యపోయారు. వైద్యులు, బంధువుల సలహా మేరకు దూబేను కుటుంబ సభ్యులు సొంత ఇంటికి దూరంగా ఫతేపూర్‌లోని రాధానగర్‌లో ఉంటున్న అతడి అత్తయ్య ఇంటికి తరలించారు. దురదృష్టం మరోమారు వెంటాడడంతో అక్కడ కూడా ఐదోసారి పాము కాటేసింది.

మళ్లీ ఆసుపత్రిలో చికిత్స అనంతరం చేసేదేమీ లేక అతడిని తల్లిదండ్రులు ఇంటికి తీసుకొచ్చేశారు. ఆ తర్వాత జులై 6న మరోమారు అతడిని పాము కాటేసింది. పరిస్థితి విషమించడంతో అతడి ఆరోగ్యంపై తల్లిదండ్రులు ఆందోళన చెందారు. అయితే, ఆసుపత్రిలో చికిత్స అనంతరం కోలుకుని ఇంటికి చేరాడు. అయితే, పాము తనను శని, ఆదివారాల్లోనే కాటు వేస్తున్నట్లు.. కాటువేసే ముందు ప్రతిసారీ తనకు తెలిసిపోతుందని దూబే ఇదివరకే ఒక సందర్భంలో చెప్పాడు. తాజాగా గురువారం రాత్రి ఏడోసారి పాము కాటుకు గురైన దూబే ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. అతని ఆరోగ్యం క్షీణించినా ప్రస్తుతానికి నిలకడగానే ఉందని.. పరిస్థితి పూర్తిగా అంచనా వేసేందుకు 12 నుంచి 24 గంటలు పడుతుందని దూబేకి చికిత్స అందిస్తున్న వైద్యులు డాక్టర్ జవహర్ తెలిపారు.

# ఇంట్లో దోమలు ఉన్నాయని యజమానికి జరిమానా

## కేరళ పబ్లిక్ హెల్త్ యాక్ట్ 2023 ప్రకారం తీర్పు



ముందడుగు తీర్పు: ఒక వ్యక్తి, తన ఇంటి పరిసరాల్లో దోమలు విపరీతంగా పెరగడానికి కారణం అయినందుకు కోర్టు అతనికి రూ.2000 జరిమానా విధించింది. బ్లాక్ కుటుంబస్థ్యకేంద్రం సూపర్‌వైజర్ కెబి జోబి దాఖలు చేసిన పిటిషన్‌పై ఇరింగలకుడ ఫస్ట్‌క్లాస్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టు ఈ శిక్షను ఖరారు చేసింది. కేరళ పబ్లిక్ హెల్త్ యాక్ట్ 2023 ప్రకారం రాష్ట్రంలో ఇలాంటిది ఇదే మొదటి తీర్పు అని ఆరోగ్య శాఖ తెలిపింది. కేరళ ఇరింగలకుడ మురియాడ్ పుల్లూర్ ప్రాంతంలో డెంగ్యూ జ్వరాలు విపరీతంగా వ్యాపించడంతో దోమలు వృద్ధి చెందకుండా చూడాలని వైద్యారోగ్యశాఖ ఆదేశాలు జారీ చేసింది. మురియాడ్‌కి చెందిన వ్యక్తి.. ఈ విషయంలో విఫలమవడంతో హెల్త్ సూపర్‌వైజర్ ఆయనపై కేసు పెట్టారు. అతని ఇంట్లో దోమల బెడద పెరిగే పరిస్థితులు నెలకొన్నాయని, శుభ్రం చేసేందుకు ఇంటి ఓనర్ సిద్ధంగా లేరని ఆరోగ్య పర్యవేక్షకుడు నివేదిక ఇచ్చారు.

# ఆసుపత్రిలోకి మోకాళ్లలోతు వరద నీరు

- రోగులను మోసుకెళ్లిన అధికార యంత్రాంగం
- ఉత్తరప్రదేశ్‌లో భారీ వర్షా లు



ముందడుగు ఉత్తరప్రదేశ్: దేశంలోని కొన్ని రాష్ట్రాలను భారీ వర్షా లు వణికిస్తున్నాయి. ఎడతెరిపి లేని వర్షా ల కారణంగా వరదలు సంభవిస్తున్నాయి. దీంతో జనజీవనం స్తంభించిపోతోంది. ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాన్ని భారీ వర్షా లు ముంచెత్తాయి. దీంతో రోడ్లన్నీ పూర్తిగా నీట మునిగాయి. ప్రధాన రహదారులన్నీ నదులను తలపిస్తున్నాయి. నడుం లోతు నీటిలోనే ప్రజలు అవస్థలు పడుతూ ప్రయాణాలు సాగిస్తున్నారు. షాజహాన్‌పూర్‌లో వరద బీభత్సం సృష్టించింది. స్థానికంగా ఉన్న ప్రభుత్వ వైద్య కళాశాలపై ప్రభావం చూపింది. వరద నీరంతా ఆసుపత్రి లోకి చేరడంతో రోగులు తీవ్ర అవస్థలు పడ్డారు. ఆసుపత్రిలో మోకాళ్ల లోతుమేర నీరు చేరింది. దీంతో అప్రమత్తమైన జిల్లా యంత్రాంగం.. రోగులను వెంటనే ఇతర ఆసుపత్రులకు తరలించారు. సీఎస్‌సీ, పీఎస్‌సీ, వరుణ్ మెడికల్ కాలేజీకి తరలించి అక్కడ చికిత్స అందిస్తున్నారు. పరిస్థితి సాధారణ స్థితికి వచ్చిన తర్వాత వారందరినీ తిరిగి వైద్య కళాశాలకు తీసుకొస్తామని అధికారులు తెలిపారు.

ముందడుగు
ఆదివారం, 13-7-2024, హైదరాబాద్.

### ప్రతిరోజు ప్రతి ఒక్కరూ

# ఒక్కసారైనా నవ్వాలి

### దేశ ప్రజల కోసం జపాన్ కొత్త చట్టం



ముందడుగు జపాన్: మనిషి నవ్వుతే సగం రోగాలు నయమవుతాయి అంటారు.. నవ్వు మనిషికి అన్ని విధాలా మంచి ఔషధం.. అందుకే జపాన్ ప్రభుత్వం ఆ దేశ ప్రజల కోసం కొత్త చట్టం తీసుకువచ్చింది. జపాన్ ప్రజలు ప్రతి రోజూ అందరూ తప్పకుండా నవ్వాలని ఆ చట్టంలో రూపొందించారు.

యమగట ప్రిఫెక్చర్ ప్రభుత్వం 'లాఫింగ్ లా'ని తీసుకొచ్చింది. ఈ మేరకు ఆర్డినెన్స్ జారీ చేసింది. పౌరుల శారీరక, మానసిక ఆరోగ్యం కోసమే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. నవ్వడం ఆరోగ్యానికి మంచిది అంటారు. ఈ క్రమంలో యమగట విశ్వవిద్యాలయంలోని 'ఫ్యాక్టరీ ఆఫ్ మెడిసిన్' చేసిన పరిశోధనల్లో తక్కువగా నవ్వే వారిలో కొంతమంది వివిధ వ్యాధులతో మరణిస్తున్నారని తేలింది. ఈ పరిశోధన నేపథ్యంలో ప్రభుత్వం ఈ నిర్ణయం ఇవిశేషం. ప్రతినెలా ఎనిమిదో తేదీని ప్రత్యేకంగా 'హాస్యంతో ఆరోగ్యం' కోసం కేటాయించాలని సూచించింది.

అయితే, ఈ చట్టంపై స్థానికంగా తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. నవ్వొస్తే నవ్వుతారు కానీ కచ్చితంగా రోజులో ఒకసారైనా నవ్వాల్సిందేనని చట్టం తేవడమేంటి అని జపాన్ కమ్యూనిస్టు పార్టీ నేతలు విమర్శిస్తున్నారు. వ్యక్తిగత కారణాల వల్ల కొంతమంది నవ్వలేకపోవచ్చని పేర్కొన్నారు. ఇలాంటి చట్టాలతో ప్రజల హక్కులను కాలరాయొద్దని తీవ్రంగా మండిపడుతున్నారు. అయితే, విమర్శలను అధికార లిబరల్ డెమోక్రటిక్ పార్టీ కొట్టిపారేసింది. నవ్వడం ప్రజల ఇష్టానికే వదిలేస్తున్న ట్లు తెలిపింది. అందుకే నవ్వకపోతే జరిమానా విధిస్తాం వంటి అంశాలను చట్టంలో పొందుపరచలేదని వివరించింది.

# గుండె జబ్బుల రిస్క్ తగ్గుతుంది

## మన చేతిలోనే మంచి ఆరోగ్యం



ముందడుగు ఆరోగ్యం: వర్షా కాలంలో చింత చెట్లకు చిగురు వస్తుంది. దీనికి మార్కెట్లో ఒక రేంజ్‌లో డిమాండ్ ఉంటుంది. దీని నుంచి కాల్షియం, పొటాషియం, మెగ్నీషియం వంటి ఖనిజాలు, A, C, K విటమిన్లు పుష్కలంగా లభిస్తాయి. ఇవన్నీ శరీరానికి చాలా అవసరం. ఇందులోని విటమిన్ A కళ్ల ఆరోగ్యాన్ని కాపాడుతూ, ఇమ్యూనిటీ పవర్‌ను బూస్ట్ చేస్తుంది. విటమిన్ C శరీరాన్ని ఫ్రీ రాడికల్స్ రక్షిస్తుంది. విటమిన్ K ఎముకల ఆరోగ్యానికి, రక్తం గడ్డకట్టడానికి చాలా అవసరం. చింత చిగురు మరిన్ని హెల్త్ బెనిఫిట్స్ తెలుసుకుందాం.

### అవయవాల పనితీరు

చింత చిగురులోని శుద్ధి చేసే గుణాలు కాలేయం పనితీరును ఇంప్రూవ్ చేస్తాయి. వీటిలోని సమ్మేళనాడు చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంతో పాటు మంచి కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచుతాయి. దీంతో గుండె జబ్బుల రిస్క్ తగ్గుతుంది. ఇందులోని యాంటీఆక్సిడెంట్లు చర్మాన్ని ఫ్రీ రాడికల్స్ నుంచి రక్షించి, స్కిన్‌ను ఆరోగ్యంగా ఉంచుతాయి.

### పీరియడ్ పెయిన్స్‌కు చెక్

చింత చిగురులో నేచురల్ పెయిన్ కిల్లింగ్ ప్రాపర్టీస్ ఉంటాయి. ఇవి పీరియడ్ పెయిన్స్ నేచురల్‌గా తగ్గించగలవు.

### షుగర్ లెవల్స్ కంట్రోలింగ్

చింత చిగురుకు మధుమేహం లక్షణాలను తగ్గించే గుణాలు ఉన్నాయి. ఇవి ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచుతాయి, రక్తంలో చక్కెర స్థాయిలు పెరగకుండా ఆపుతాయి. కామెర్లను నయం చేయడంలో కూడా కీలక పాత్ర పోషిస్తాయి. అయితే షుగర్ పేషెంట్లు చింతచిగురు తినేముందు వైద్యుల సలహా తీసుకోవడం మంచిది.

### కీళ్ల నొప్పులు, ఇన్ఫెక్షన్లకు సొల్యూషన్

చింతచిగురులోని యాంటీ-ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు కీళ్ల నొప్పులు, కీళ్ల వాతాన్ని తగ్గిస్తాయి. కీళ్ల వాపును నేచురల్‌గా దూరం చేస్తాయి. చింతచిగురు ఆకులతో తయారు చేసిన రసం తాగినా ఆరోగ్యానికి మంచిది. ఈ రసం జననేంద్రియ అంటువ్యాధులను నయం చేయగలదు.

### అల్సర్స్ రావు

చింతచిగురుక, దాని రసం కడుపులో ఏర్పడే అల్సర్లకు చెక్ పెట్టగలవు. వీటిలోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ ప్రాపర్టీస్, స్టమక్ అల్సర్స్‌ను దూరం చేస్తాయి.

### మలబద్ధకం రాదు

చింతచిగురులో డైటరీ ఫైబర్ ఉంటుంది. ఇది మలబద్ధకం నుంచి ఉపశమనం కలిగిస్తుంది. అయితే దీన్ని పరిమితంగా తింటేనే మంచిది. లేదంటే సమస్య మరింత పెరగవచ్చు.

### బరువు తగ్గడం

చింత చిగురులో హైడ్రాక్సీ సిట్రిక్ యాసిడ్ ఉంటుంది. ఇది ఆకలిని కంట్రోల్ చేస్తుంది. అలాగే కార్బోహైడ్రేట్స్ శోషణను తగ్గిస్తుంది. కడుపులో పేరుకుపోయిన అదనపు కార్బోహైడ్రేట్స్ కొవ్వుగా మారడానికి కారణమయ్యే ఎంజైమ్స్‌కు చెక్ పెడుతూ, బరువు పెరగకుండా కాపాడుతుంది.

# రెనో12 5జీ సిరీస్‌ను విడుదల చేసిన ఒప్పో ఇండియా




ముందడుగు హైదరాబాద్: ఒప్పో ఇండియా నేడు రెనో12 సిరీస్‌ను విడుదల చేస్తున్నట్లు ప్రకటించి, దేశంలో ఏఐ ఫోన్‌ల లభ్యతను వేగవంతం చేసే దిశగా తొలి అడుగు వేసింది. రెనో12 సిరీస్- "నిత్యం మీకు తోడుండే ఏఐ"- ఇది క్లిష్టమైన ఇమేజ్‌లను ఎడిటింగ్ లేకుండా ఫన్నీ ఫోటోలను అందించేందుకు ఏఐ ఎరేజర్ 2.0, ఏఐ క్లియర్ ఫేస్, ఏఐ బెస్ట్ ఫేస్ మరియు స్మార్ట్ ఇమేజ్ మ్యాటింగ్ 2.0 వంటి ఫీచర్లను కలిగి ఉంది.

వీటిని విడుదల చేస్తున్న సందర్భంలో ఒప్పోలో ప్రొడక్ట్ స్ట్రాటజీ హెడ్ పీటర్ డోహ్యూంగ్ లీ లాంచ్ మాట్లాడుతూ, "మేము ఏఐ ఫోన్ స్వీకరణను వేగవంతం చేస్తామని ప్రతిజ్ఞ చేస్తూ విడుదల చేస్తున్న రెనో12 సిరీస్ ఒప్పోకి ఒక మైలురాయిని సూచిస్తుంది. ఒప్పో అధునాతన జెన్ ఏఐ సామర్థ్యాలు, ఫ్యూచరిస్టిక్ ఫ్లూయిడ్ డిజైన్, అసమానమైన శక్తి సామర్థ్యాన్ని ప్రదర్శించే రెనో సిరీస్, అత్యాధునిక సాంకేతికత పట్ల మా నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. అని అన్నారు.

# ఎస్ఎమ్ఎ వ్యాధిపై అవగాహన మన బాధ్యత

## ఆగస్టు 4న గచ్చిబౌలిలో ఎస్ఎమ్ఎ అవగాన వాక్




ముందడుగు హైదరాబాద్: స్పైనల్ మస్కులర్ అట్రోఫీ గురించి అవగాహన కల్పించేందుకు క్యూర్ ఎస్ఎమ్ఎ ఇండియా ఈ అరుదైన వ్యాధిపై ఆగస్టు 4న హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో ఉదయం 6 గంటలకు నిర్వహించే అవగాహన రన్ పోస్టర్‌ను శనివారం హైదరాబాద్ ఎర్రమంజిల్‌లో రెయిన్ బో ఆసుపత్రి పిల్లల వైద్యులు డాక్టర్ రమేష్ కోనంకి, ఐజీ ఆసుపత్రికి చెందిన క్లినికల్ జెనెటిసిస్ట్ డాక్టర్ తెల్లా సునిత, క్యూర్ ఎస్ఎమ్ఎ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా సహ వ్యవస్థాపకురాలు, డైరెక్టర్, పేషెంట్ అడ్వకేసీ శ్రీలక్ష్మి నాళం, క్యూర్ ఎస్ఎమ్ఎ రీజినల్ కోఆర్డినేటర్ మిస్టర్ సతీష్, కమాండెంట్ ఎన్వీ రామారావు, మోసీన్ ఖాన్, అభిరామ్, నూర్ మహ్మద్ పాల్గొన్నారు. డాక్టర్ రమేష్ కోనంకి మాట్లాడుతూ తెలిసి, తెలియని వయస్సులో ఎంతో మంది చిన్నారులు భయంకరమైన ఎస్ఎమ్ఎ వ్యాధి బారిన పడుతున్నారు. ఈ వ్యాధిని ఆదిలోనే అంతం చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. ప్రజల్లో అవగాహన కల్పించేందుకు హైదరాబాద్ నగరంలో ఆగష్టు 4న రన్ నిర్వహిస్తున్నాం. ప్రతి ఒక్కరూ ఇది తమ బాధ్యత అని ముందుకు వచ్చి రన్‌లో పాల్గొని చిన్నారుల ఆ వ్యాధి బారిన పడకుండా కాపాడాల్సిన అవసరం ఉందన్నారు. డాక్టర్ తెల్లా సునిత మాట్లాడుతూ ఎస్ఎమ్ఏ వ్యాధిపై నేడు ప్రతి ఒక్కరూ అవగాహన చేసుకోవాలి. ఎందుకంటే గతంలో తక్కువగా ఉన్న కేసులు నేడు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. చిన్నారుల భవిష్యత్తుతో పాటు, వారి కుటుంబం కూడా చిన్నాభిన్నం అవుతుంది.

ముందడుగు
ఆదివారం,
13-7-2024,
హైదరాబాద్.



## ఓటీటీలోకి ఎంట్రీ ఇస్తున్న త్రిష..

# 'బృందా' రిలీజ్ డేట్ ఫిక్స్

తమిళ స్టార్ హీరోయిన్ త్రిష ఓటీటీలోకి ఎంట్రీ ఇవ్వబోతుంది. ఆమె ప్రధాన పాత్రలో నటిస్తున్న తొలి వెబ్‌సిరీస్ 'బృందా' (Brinda). సూర్య వంగల ఈ వెబ్ డ్రామాకు దర్శకత్వం వహిస్తున్నాడు. ప్రముఖ ఓటీటీ వేదిక సోని లివ్‌లో నేరుగా విడుదల కానున్న ఈ వెబ్ సిరీస్‌కు సంబంధించి మేకర్స్ రిలీజ్ అప్‌డేట్ ఇచ్చారు. ఈ సిరీస్‌ను ఆగస్టు 2 నుంచి స్ట్రీమింగ్ చేయనున్నట్లు సోని లివ్ వెల్లడించింది. ఈ సందర్భంగా ట్రైలర్‌ను విడుదల చేసింది. ఇక తెలుగుతో పాటు తమిళం, కన్నడ, మలయాళం, హిందీ, మరాఠీ, బెంగాలీ భాషల్లో ఈ సిరీస్ స్ట్రీమింగ్ కాబోతుంది. క్రైమ్ ఇన్వెస్టిగేషన్ నేపథ్యంలో సాగే కథతో రూపొందిన ఈ సిరీస్‌లో ఇంద్రజిత్ సుకుమారన్, ఆమని, రవీంద్ర విజయ్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఇక ఈ సిరీస్‌తో పాటు చిరంజీవి నటిస్తున్న విశ్వంభర సినిమాలో, కమల్ హాసన్ 'థగ్ లైఫ్', అజిత్ 'విదా ముయార్చి', మోహన్‌లాల్ 'రామ్' తదితర చిత్రాల్లో నటిస్తుంది త్రిష.

## స్టన్నింగ్ లుక్‌తో అశ్విన్ బాబు

# శివం భజే రిలీజ్ అప్‌డేట్



హిడింబ సినిమాతో మంచి హిట్టందుకున్నా టాలీవుడ్ నటుడు అశ్విన్ బాబు. ఈ టాలెంటెడ్ యాక్టర్ లీడ్ రోల్‌లో నటిస్తోన్న తాజా చిత్రం శివం భజే. అప్సర్ దర్శకత్వం వహిస్తున్నాడు. గంగా ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో బాలీవుడ్ యాక్టర్ అర్బాజ్ ఖాన్ కీ రోల్ పోషిస్తున్నాడు. దిగంగనా సూర్యవంశీ హీరోయిన్‌గా నటిస్తున్నది. తాజాగా ఈ మూవీ నుంచి సరికొత్త లుక్ రిలీజ్ చేసి సినిమాపై క్యూరియాసిటీ పెంచుతున్నారు. భయానకంగా ఉన్న కన్ను లుక్ కనిపిస్తుండగా.. బ్యాక్ డ్రాప్‌లో ఇండియా మ్యాప్‌ను చూడొచ్చు. ఈ చిత్రం విడుదల తేదీని ఇవాళ సాయంత్రం 5:05 గంటలకు ప్రకటించనున్నట్టు తెలియజేశారు. న్యూ ఏజ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా కామెడీ, డ్రామా, థ్రిల్లర్ అంశాలతో సాగే ఈ మూవీ షూటింగ్ దాదాపు పూర్తయినట్టేనని ఇన్ సైడ్ టాక్. ఈ మూవీలో హైపర్ ఆది, సాయిధీన, తులసి, దేవిప్రసాద్, అయ్యప్ప శర్మ తదితరులు కీలక పాత్రలో నటిస్తున్నారు. ఈ చిత్రానికి దాశరథి శివేంద్ర కెమెరామెన్ కాగా.. వికాస్ బడిస సంగీతం అందిస్తున్నారు.

# మారిపోయే నా లోకమే



ప్రియదర్శి, నభా నటేష్ జంటగా నటిస్తున్న చిత్రం 'డార్లింగ్'. అశ్విన్ కె రామ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని కె.నిరంజన్ రెడ్డి, చైతన్య నిర్మిస్తున్నారు. ఈ నెల 19న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సినిమాలోని మూడో గీతం 'సునో చెలియా' శుక్రవారం విడుదలైంది. వివేక్‌సాగర్ స్వరపరచిన ఈ గీతాన్ని కాసర్ల శ్యామ్ రాయగా, అనురాగ్ కులకర్ణి ఆలపించారు.

'మనసంటూ ఒకటుందని లోపల తోచిందే తొలిసారే.. కనులొచ్చి తిరిగిందే నా కల నీ వల్లే ఓ ప్రేమ.. మారిపోయే నా లోకమే..నిన్న లేదే ఇంతందమే..' అంటూ ప్రేమికుల భావాలకు అద్దం పడుతూ చక్కటి మెలోడీతో ఈ పాట ఆకట్టుకునేలా ఉంది. కథానుగుణంగా సంగీతానికి చాలా ప్రాధాన్యత ఉందని, ఇప్పటికే విడుదలైన రెండు పాటలకు మంచి స్పందన లభిస్తున్నదని చిత్ర బృందం పేర్కొంది. ఈ చిత్రానికి సంగీతం: వివేక్‌సాగర్, సంభాషణలు: హేమంత్, రచన-దర్శకత్వం: అశ్విన్‌రామ్.